క్లుప్తంగా

వ్యాసరచన పోటీల విజేతలకు ప్రశంసాపత్రాలు



సర్టిఫికెట్లు అందజేస్తున్న సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు

టెక్కలి: సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఇటీవల మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు గురువారం సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. టెక్కలి ఎంజీపీ ఏపీ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు చంటి, అన్నపూర్ణమ్మ, అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



గ్యాస్‌కిట్లు పంపిణీ చేస్తున్న బాలకృష్ణయాదవ్

కాశీబుగ్గ: ప్రధాన మంత్రి ఉజ్వల యోజనలో భాగంగా పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో నిరుపేద మహిళలకు బుధవారం ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. పలాస హెచ్‌పీ గ్యాస్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ యాదవ్, నిర్వాహకులు ఏవీకే శాస్త్రి, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి సాయం



సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని బుడ్డేపుపేటకు చెందిన కొంతాల పద్మ కుమార్తె గాయత్రి కొంతకాలంగా బోన్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010–11 బ్యాచ్ టెన్త్ పూర్వ విద్యార్థులు గురువారం రూ.10వేలు నగదును తల్లికి అందజేశారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఉపాధ్యాయులు

వజ్రపుకొత్తూరు: సీఎం జగన్‌తోనే పేదలకు నాణ్యమైన విద్య అందుతుందని అమలపాడు సర్పంచ్, వైఎస్సార్‌సీపీ క్లస్టర్ ఇన్‌చార్జి దున్న రత్నం బాలరాజు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న 55 మంది 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాఘవదాసు, ఉప సర్పంచ్ కారాడ గిరిబాబు, డి.ఢిల్లీరావు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యం



ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులతో లబ్ధిదారులు

వజ్రపుకొత్తూరు రూరల్: కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యం అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. కొండవూరు, బైపల్లి, నువ్వలరేవు, సీతాపురం, అక్కుపల్లి, పెద్దబొడ్డపాడు, కిడిసింగి తదితర గ్రామాల్లో గురువారం ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను లబ్ధిదారులకు గురువారం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పార్టీ నాయకులు టి.ఢిల్లీరావు, కె.భాస్కరరావు, కోడ సోమేశ్వరరావు, వై.రాజారావు, ముకుంద, యోగి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్దానం యూత్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం



ఐడీకార్డులతో బొగిడియాపుట్టుగ విద్యార్థులు

కవిటి: బొరివంక కేంద్రంగా పనిచేస్తున్న ఉద్దానం యూత్‌క్లబ్ ఆఫ్ బొరివంక నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలు ప్రశంసనీయమైనవని సర్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్ అన్నారు. గురువారం బొగిడియాపుట్టుగ ప్రాథమిక పాఠశాలకు చెందిన 29 మంది విద్యార్థులకు ఐడీకార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దుద్ది సతీష్, లొట్ల దీనబంధు తదితరులు పాల్గొన్నారు.


గంగపుత్రుల బెంగ తీరేలా!



భావనపాడు తీరంలో బోట్లు

- ఏటా రూ.10వేలు వైఎస్సార్ మత్స్యకార భరోసా
- ఆనందంలో మత్స్యకారులు

సంతబొమ్మాళి మండలంలో వైఎస్సార్ మత్స్యకార భరోసా పథకం		
సంవత్సరం	మత్స్యకారుల సంఖ్య	మత్స్యకార భరోసా మొత్తం
2019	907	రూ. 90,70,000
2020	1076	రూ. 1,07,60,000
2021	1125	రూ. 1,12,50,000
2022	1025	రూ. 1,02,50,000
2023	1065	రూ. 1,0650,000



సంతబొమ్మాళి: మత్స్యకారులకు మంచి రోజులు వచ్చాయి. గత పాలకులు పట్టించుకోకపోవడంతో అభివృద్ధికి దూరంగా ఉన్న గంగపుత్రులకు నేనున్నానంటూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారు. సముద్రంలో చేపలవేట నిషేధ సమయంలో జీవనోపాధి కోల్పోయే మత్స్యకారులకు ఆర్థికంగా చేయూతనిచ్చే వైఎస్సార్ మత్స్యకార భరోసా పథకాన్ని ప్రవేశపెట్టారు.

వరుసగా ఐదోసారి ఏడాదికి రూ.10వేలు చొప్పున నేరుగా మత్స్యకారుల బ్యాంక్ ఖాతాలో నగదు జమ చేశారు. గత ప్రభుత్వం రూ.4వేలకే పరిమితం కాగా జగనన్న సర్కారు రూ.10 వేలకు పెంచి అండగా నిలిచింది. ఐదు విడతలుగా సంతబొమ్మాళి మండలంలో 5195 మంది మత్స్యకారులకు రూ.5కోట్ల 19 లక్షల 50వేలు నగదు జమ చేసింది.

మత్స్యకారులకు అండ..



మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో పథకాలు అందిస్తోంది. వేట నిషేధ పరిహారం, ప్రమాదంలో మరణించిన మత్స్యకారుడికి రూ.10 లక్షలు, సబ్సిడీపై డీజిల్, బోట్లు, వలలు అందించి అండగా నిలిచారు.

– బత్తిన ఫకీర్, మత్స్యకారుడు, భావనపాడు

రూ.10వేలకు పెంచారు..



వేట నిషేధ సమయంలో అందించే మత్స్యకార భరోసా పథకం కింద సాయాన్ని రూ.10వేలకు పెంచారు. గత ప్రభుత్వం రూ.4వేలు మాత్రమే ఇచ్చింది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మత్స్యకారులకు ప్రత్యేక గుర్తింపునిచ్చారు.

– నందుపల్లి లక్ష్మణరావు, మత్స్యకారుడు, పాత మేఘవరం

మందసలో అంగన్‌వాడీ విజయోత్సవ సభ



మాట్లాడుతున్న సంఘాల నాయకులు

మందస: మండల కేంద్రమైన మందసలో గురువారం అంగన్‌వాడీ విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమ్మెకు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అంగన్‌వాడీల జిల్లా కోశాధికారి ఎస్.హైమావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, సీఐటీయు జిల్లా కార్యదర్శులు ఎస్.గణపతి, ఎస్.లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ పి.దేవేంద్ర, ఆర్.దిలీప్‌కుమార్, యూటీఎఫ్ నాయకులు గుంట కోదండరావు, ఆర్.పరమేశ్వరరావు, అంగన్‌వాడీ నాయకులు జె.హేమవతి, ఎస్.గీత, వి.హేమలత, ఉమ, జయలక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

అవగాహన లేని డ్రైవింగ్ ప్రమాదకరం



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నూరుల్ ఖమర్

టెక్కలి: అవగాహన లేని డ్రైవింగ్ ప్రమాదకరమని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అన్నారు. టెక్కలి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంజీవరావు నేతృత్వంలో గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించి సురక్షిత డ్రైవింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపే ప్రతీ ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు ప్రవల్లిక, ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం



టెక్కలి: ప్రతిజ్ఞ చేస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్‌ఖమర్, అధికారులు, విద్యార్థులు

ఓటు నీ వజ్రాయుధమని...ఆ ఓటు హక్కుతో నీ భవిష్యత్‌ను చక్కదిద్దుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం ఇచ్ఛాపురం, పలాస, టెక్కలిలో అవగాహన ర్యాలీలు, మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



కవిటి: తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది మానవహారం



కాశీబుగ్గ: విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్డీఓ భరత్‌నాయక్



సోంపేట: ఓటుహక్కు ఆకృతిలో బారువ ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు



సంతబొమ్మాళి: దండుగోపాలపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఇచ్ఛాపురం రూరల్: యువతకు ఓటు కార్డులు అందజేస్తున్న తహసీల్దార్ గురుప్రసాద్



కంచిలి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మానవహారం చేయిస్తున్న తహశీల్దార్ హైమావతి



వజ్రపుకొత్తూరు రూరల్: అవగాహన ర్యాలీ చేస్తున్న రెవెన్యూ అధికారులు



కోటబొమ్మాళి: ర్యాలీలో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా



ఇచ్ఛాపురం: ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

విద్యుత్ చార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

టెక్కలి: ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2024–25 సంవత్సరానికి విద్యుత్ చార్జీల పెంపుపై టెక్కలి డీఈఈ కార్యాలయంలో ఈ నెల 29 నాలుగు రోజుల పాటు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు అభిప్రాయాలు తెలియజేయవచ్చన్నారు.

కాశీబుగ్గ: పలాస ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. వివరాలకు 7382585630 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

నేడు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

పలాస: మండలంలోని రంగోయి గ్రామంలో శుక్రవారం జిల్లా స్థాయి ఆహ్వాన కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యుదయ యువజన సంఘం 30 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు స్వచ్ఛంద రక్తదాన శిబిరం

టెక్కలి: రిపబ్లిక్ డే సందర్భంగా టెక్కలి పట్టణంలో అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్షుడు డి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పంట రుణాలు రెన్యువల్ చేసుకోవాలి

సోంపేట: మండలంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా గత ఖరీఫ్ సీజన్‌కు పంట రుణాలు తీసుకున్న రైతులు రుణాలు రెన్యువల్ చేసుకోవాలని వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, సీఈఓ ఎస్.నారాయణరావు గురువారం సూచించారు. ఫిబ్రవరి 15లోగా 7 శాతం వడ్డీ, అడంగల్, ఆధార్ కార్డు జిరాక్సులు కార్యాలయానికి అందివ్వాలన్నారు. గడువు దాటితే 13 శాతం వడ్డీ, అసలు కట్టాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

28న అగ్నికుల క్షత్రియ సంఘ ఆత్మీయ సమ్మేళనం

సోంపేట: జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న బారువ సముద్ర తీరంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంఘ ప్రధాన కార్యదర్శి పులకల శ్రీరాములు తెలిపారు. ఈ మేరకు గురువారం సమ్మేళన ఏర్పాట్లు పరిశీలించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల సంఘ ప్రతినిధులు, జిల్లా సంఘ ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గురాల శ్రీను, తామాడ చంద్రశేఖర్, కర్రి సత్యం, టి.ధర్మారావు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం కల సాకారం



బాలిగాంలో ఆర్‌బీకేను ప్రారంభిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

మందస: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలోనే గ్రామ స్వరాజ్యం సిద్ధించిందని రాష్ట్ర పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మందస మండలం హరిపురం, బాలిగాం, అంబుగాంలలో గ్రామ సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రం అదనపు భవనాలు, కాలువలకు గురువారం ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలిగాంలో అందరి సహకారంతో అభివృద్ధి సాధ్యపడిందన్నారు. హరిపురంలో జరిగిన అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించారన్నారు. అంబుగాం పంచాయతీలో ఎన్నడూలేని అభివృద్ధి జరిగిందన్నారు. హరిపురం సర్పంచ్ జగన్నాథపురం పురుషోత్తం మాట్లాడుతూ మంత్రి అప్పలరాజు అన్ని విధాలా అభివృద్ధి చేశారని, హరిపురం కేంద్రంగా మండలాన్ని కూడా చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ, సర్పంచ్ తలగాన చంద్రశేఖర్, జగన్నాథపురం పురుషోత్తం, తిరునగిరి వెంకాయమ్మ, ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు, వ్యవసాయశాఖ ఏడీ ఎల్.వి.మధు, ఏఓ జి.నాగరాజు, పీఆర్ ఏఈ కణితి కృష్ణారావు, హరిపురం సీహెచ్‌సీ వైద్యులు, ఉద్యానవనశాఖాధికారి సీహెచ్ శంకర్ దాస్, వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, జిల్లా మహిళా కార్యదర్శి బల్ల లీలాకుమారి, మట్ట ఖగేశ్వరరావు, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ సార్ల ఢిల్లేశ్వరరావు, రిటైర్డ్ హెచ్‌ఎం వల్లభ హరికృష్ణ, గున్న నారాయణ, పి.రాము, గున్న తిరుపతి, ఎస్.మార్కండేయులు, కనగల ఈశ్వరరావు, పి.కాళి, తిరుమరెడ్డి కృష్ణారావు, కొత్ర రామారావు, శనాపతి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



పలాస డీటీకి వినతిపత్రం అందిస్తున్న పెన్షనర్లు

టెక్కలి/ఇచ్ఛాపురం/ రూరల్/కాశీబుగ్గ/పలాస/ కవిటి: పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ పెన్షనర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో గురువారం టెక్కలిలో ధర్నా నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయం ఎదురుగా శిబిరాన్ని ఏర్పాటు చేసి పలు డిమాండ్లపై నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వీరికి పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మద్దతు పలికారు. కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం ప్రతినిధులు ఆర్.రామచంద్రరావు, కె.ధనుంజయరావు, బి.అయ్యబాబు, ఎం.లక్ష్మీనారాయణ, హెచ్.నాగేశ్వరరావు, డి.ఎ.స్టాలిన్, చిట్టెన్న, కామేశ్వరరావు, వీరాస్వామి, హరిశ్చంద్రరావు పాల్గొన్నారు. పెన్షనర్ల సమస్యలకు ప్రభుత్వం పరిష్కారించాలని సంఘ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఇచ్ఛాపురం తహసీల్దార్ సదాశివుని గురుప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు కె.మోహనరావురెడ్డి, కోశాధికారి బాగ జయపతి, సభ్యులు శ్యామ్, బాలయ్య, ఆనంద్, కృష్ణ పాల్గొన్నారు. పలాస తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు డాక్టర్ కుమార్ నాయక్, కార్యదర్శులు తమ్మినేని మాధవరావు, నెమలిపురి అప్పారావు, బి.నరసింగరావు, దువ్వాడ ఆనందరావు, జగ్గారావు, సురియా సత్యానారాయణ, ఎం.లక్ష్మీనారాయణ, ఆర్ దుర్యోధన, ఆర్ సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు. కవిటి పెన్షనర్ల సంఘం భవనం పెన్షన్‌దారులు నిరసన చేపట్టారు. బకాయిలు చెల్లించాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్



కాలేజీ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకుంటున్న ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ ప్రతినిధులు

టెక్కలి: ఇంజినీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ఉపాధి అవకాశాలు కలిగేలా ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ కృషి చేస్తోందని చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి అనిల్ తెంటు అన్నారు. టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం కాలేజీ ప్రతినిధులతో ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒప్పందం ప్రకారం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ఉపాధి అవకాశాలు, స్టార్టప్‌లు ఏర్పాటుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఐఏపీసీ ప్రతినిధి బి.రాజేష్, డీన్ డి.వి షణ్ముఖమూర్తి, అధ్యాపకులు సతీష్, ఆజాద్, సురేష్ పాల్గొన్నారు.

మేధో వికాసంపై దృష్టి సారించండి



విద్యార్థులకు సూచనలిస్తున్న సతీష్ మాకెన

కవిటి: పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న తరుణంలో ఆటపాటలకు దూరంగా ఉంటూ మేధో వికాసంపై దృష్టిసారించాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మోటివేషనల్ స్పీకర్ సతీష్ మాకెన అన్నారు. గురువారం రాజపురం ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్, టెన్త్ విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వరరావు పాల్గొన్నారు.

నాటిక పోటీల్లో తెప్పల ప్రతిభ



భిలాయిలో సత్కారం అందుకుంటున్న డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి

కాశీబుగ్గ: ప్రవాసాంధ్ర ప్రజా నాట్యమండలి భిలాయి, నెహ్రూ సాంకేతిక భవనంలో ఇటీవల జరిగిన డి.వి.సత్యనారాయణ స్మారక నాటిక పోటీల్లో పలాసకు చెందిన కళాకారుడు, రచయిత, జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నాట్యమండలి అధ్యక్షుడు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు లండ రుద్రమూర్తి, కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. కృష్ణమూర్తిని జనజాగృతి, లయన్స్ క్లబ్, శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య, తెలుగు రచయితల వేదిక ప్రతినిధులు గురువారం అభినందించారు.

లైంగిక దాడి ఘటనపై విచారణ

కోటబొమ్మాళి: మండలంలోని కొత్తపేటలో ఎనిమిదేళ్ల చిన్నారిపై జరిగిన లైంగిక దాడి ఘటనకు సంబంధించి శ్రీకాకుళం దిశ డీఎస్పీ ఎస్.వాసుదేవ్ గురువారం కోటబొమ్మాళిలో విచారణ చేపట్టారు. బాలికతో పాటు తలిదండ్రులను, కుటుంబ సభ్యులను విచారించి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. విచారణ పూర్తయ్యాక తదుపరి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. ఆయనతో పాటు ఎస్ఐ షేక్ మహమ్మద్ అలీ, హెచ్‌సీ విశ్వేశ్వరరావు ఉన్నారు.

ఏపీటీఎఫ్‌కార్యవర్గం ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గం సభ్యులు

కంచిలి: మండల ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కంచిలి ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన ఎన్నికలో గౌరవాధ్యక్షునిగా బాగ గిరిధర్‌రావు, అధ్యక్షునిగా ఆర్.కామరాజు, ఉపాధ్యక్షులుగా టి.ఈశ్వరరావు, బి.పుణ్యావతి, బి.కామేశ్వరరావు, జె.తాతయ్య, ఎ.త్రినాథ్, ప్రధాన కార్యదర్శిగా కె.షణ్ముఖరావు, కార్యదర్శులుగా పి.ముకుందరావు, జె.స్వప్న, టి.కృష్ణారావు, జె.బాలకృష్ణ, ఎన్.హరికృష్ణ, జిల్లా కౌన్సిలర్లుగా నయన్‌కుమార్ పండా, జనార్ధన పాణిగ్రాహి, సంతోష్‌కుమార్ పండా, ఏ.అప్పలస్వామి, కోశాధికారిగా జి.సోమేశ్వరరావులను ఎంపిక చేశారు.